

### చెరువుల పునర్జీవనంతో మియాపూర్‌కు

# నూతన రూపురేఖ

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవ**

**64 చెరువులను సుందర వనాలుగా తీర్చిదిద్దే సంకల్పం**




సామాన్యుడి అస్త్రం, మియాపూర్:

మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్‌పేట్‌లోని పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట చెరువులకు కొత్త ఊపిరి అందింది. పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముందడుగు వేస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మొత్తం 64 చెరువులను సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని ప్రకటించారు.
"మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు ం ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవన వాతావరణం ఇవ్వడం మన అందరి బాధ్యత," అని గాంధీ పేర్కొన్నారు.

**పచ్చని భవిష్యత్తుకు పునాది**

మియాపూర్‌లోని గుర్నాథమ్ చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చెరువును ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఆనంద్ మల్లిగవాడ్, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, "చెరువుల సుందరీకరణతో స్వచ్ఛమైన వర్షపు నీటిని నిల్వ చేసుకుంటూ పర్యావరణ సమతుల్యతను కాపాడాలి. చెరువులను కాపాడితే అవే మనల్ని కాపాడతాయి. జీవ వైవిధ్యం పెరుగుతుంది, పక్షుల వలసలు పునరుద్ధతమవుతాయి," అన్నారు.

**చెరువులే ప్రాణాధారం**

మియాపూర్ పరిధిలోని చెరువులన్నీ సుందరీకరణ భాగ్యాన్ని పొందుతున్నాయని గాంధీ తెలిపారు. "మియాపూర్ రూపురేఖలు త్వరలోనే మారబోతున్నాయి. చెరువుల చుట్టూ పచ్చదనం, వాకింగ్ ట్రాక్, స్వచ్ఛమైన వాతావరణం ప్రజలకు అందించడం నా లక్ష్యం," అని అన్నారు. గుర్నాథమ్ చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం%-%పరిశ్రమలు%-%సమాజం మధ్య సమన్వయానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. "సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా, భవిష్యత్తు తరాలకు సుస్థిర అభివృద్ధి దిశగా ఇది ఒక మార్గదర్శక నమూనా అని అన్నారు.




**చెరువుల పునరుద్ధరణలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

మురికితో నిండిపోయిన చెరువులు నేడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడుతున్నాయి. చెరువు కట్టలు బలపరచడం, మురుగు నీరు చెరువులోకి రాకుండా ప్రత్యేక కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసారన్నారు. "నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో చెరువు సుందరీకరణకు ముందుకు రావడం సమాజ సేవకు ప్రతీక. ఇటువంటి సంస్థలు సమాజ హితంలో భాగస్వామ్యమవడం గర్వించదగ్గ విషయం," అని గాంధీ అభినందించారు.

**సుందర వనాలుగా చెరువులు**

చెరువులను సుందర వనాలుగా, శోభిత వర్ణాలుగా తీర్చిదిద్దే దిశగా పనులు సాగుతున్నాయి. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి ప్రదేశాలు, చెట్ల నాటకం వంటి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయి. నాణ్యత విషయంలో రాజీ లేకుండా పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. చెరువుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం. చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్లతో సమానం," అని గాంధీ అన్నారు.

**సమాజం, ప్రభుత్వం, పరిశ్రమల కలయికతో పర్యావరణ పురోగతి**

గుర్నాథమ్ చెరువు పునరుద్ధరణ కేవలం ఒక ప్రాజెక్టు కాదు, పర్యావరణ పునరుజ్జీవన దిశగా రాష్ట్రానికి ఆదర్శమని "మియాపూర్ చెరువులు పునరుజ్జీవనం తరువాత సుజల%-%సుఫల దృశ్యకావ్యాలుగా మారతాయన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే పచ్చబహుమతి," అని గాంధీ స్పష్టం చేశారు. చెరువు సంరక్షణలో కాలనీవాసులు బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఒక్కరు చెరువులను తమ ఆస్తిలా కాపాడితే మియాపూర్ పచ్చని ఆభరణంలా మారుతుంది," అన్నారు. కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జయన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ షేక్‌బీ బ్లాక్‌స్టోన్ గ్లోబల్ ఈఎస్జీ ప్రతినిధులు ఏరిక్, పారిస్‌బీ సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



